

తాండూరులో జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోకు హాజరైన జనసందోహం(ఫైల్)

# నాన్ లోకల్ VS లోకల్

స్థానికుడైన బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్‌రెడ్డివైపే ప్రజలు

స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థికి ఎదురు గాలి.. ఏ గ్రామానికి వెళ్లినా మొహం చాటేస్తున్న ప్రజలు

తాండూరు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న రోహిత్‌రెడ్డి

**ఐదేండ్లలో తాండూరు అభివృద్ధికి రూ.3318 కోట్ల నిధులు ఖర్చు**



పెద్దేముల్ మండలంలోని తట్టేపల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి(ఫైల్)

వికారాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): తాండూరు నియోజకవర్గంలో లోకల్ వర్సెస్ నాన్–లోకల్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొన్నది. ఈ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున పైలట్ రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి మనోహర్‌రెడ్డి బరిలో ఉన్నారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ స్థానికుడు కాగా, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి పరిగి నియోజకవర్గంలోని కులకచర్ల మండలానికి చెందిన వాడు. దీంతో ప్రజలు స్థానికుడైన రోహిత్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని ఏ గ్రామానికెళ్లినా రోహిత్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతూ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డబ్బు, ఇతరత్రా ప్రలోభాలను లోనుచేస్తున్నా.. తాండూరు ప్రజలు మాత్రం సెగ్మెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందు ఉంచిన స్థానికుడైన రోహిత్‌రెడ్డికే జై కొడుతున్నారు. మనోహర్‌రెడ్డి ఏ గ్రామానికి, ప్రాంతానికెళ్లినా ప్రజలు మొహం చాటేస్తున్నారు. అతడికి నియోజకవర్గంలో ఎదురుగాలి వీస్తుండడంతో పోటీలో ఉన్నందుకు నామమాత్రంగా ప్రచారం చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్నది. అయితే డబ్బు, ఇతరత్రా ప్రలోభాలకు కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయినా తాండూరు ప్రజలు మాత్రం లోకల్ వ్యక్తి అయిన రోహిత్‌రెడ్డికే మా ఓటు అని స్పష్టం చేస్తున్నారు. తాండూరు ప్రజల్లో లోకల్–నాన్ లోకల్ అనే ఫీలింగ్ రావడంతో నియోజకవర్గంలో వార్ వన్‌సైడ్‌గా మారిపోయింది.

**అభివృద్ధివైపే తాండూరు జనం..**

నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుండేలా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి నిరంతరం చర్యలు తీసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఐదేండ్ల కాలంలో ప్రభుత్వం నుంచి రూ. 3,318 కోట్ల నిధులను తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులను చేపట్టారు. ఈ నిధుల్లో నియోజకవర్గాభివృద్ధి కోసం రూ.1672 కోట్లు, సంక్షేమానికి సంబంధించి ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, గృహలక్ష్మి, కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటివెలుగు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు, మైనార్టీ గురుకులాలు, గొర్రెల పంపిణీ తదితర సంక్షేమ పథకాల నిమిత్తం రూ.1,646 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. అభివృద్ధి పనులకు సంబంధించి తాండూరు పట్టణానికి అత్యధికంగా రూ.1,191 కోట్లు ఖర్చు చేయగా, తాండూరు మండలానికి రూ.236 కోట్లు, యాలాల మండలంలో రూ. 97.77కోట్లు, బషీరాబాద్ మండలంలో రూ. 68.18కోట్లు, పెద్దేముల్–కోట్‌పల్లి మండలాల్లో రూ. 78.54 కోట్లను వెచ్చించింది. నియోజకవర్గానికి ప్రధానంగా ప్రభుత్వ నర్సింగ్, ఐటీఐ కాలేజీలు, ఇండస్ట్రియల్ పార్కు, వ్యవసాయ మార్కెట్, పాత తాండూరు ఫ్లైఓవర్, ప్రధాన రోడ్ల విస్తరణ, ఆటోనగర్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులను మంజూరు చేయించిన రోహిత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. మరోవైపు సెగ్మెంట్‌లోని అన్ని గ్రామాలు, తాండూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రత్యేకంగా నిధులను కేటాయించి సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.50 లక్షల చొప్పున.. మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకూ రూ.కోటి చొప్పున నిధులను కేటాయించారు. అయితే తాండూరు ప్రత్యేక అభివృద్ధినిధి కింద నియోజకవర్గ అభివృద్ధికి రూ.134 కోట్లు మంజూరు కాగా.. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులు మంజూరు కాగా పనులు జోరుగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు తాండూరు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 100 కోట్లు, తాండూరు పట్టణంలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.37 కోట్లు, తాండూరులో మాతా, శిశు దవాఖాన నిర్మాణానికి రూ.16 కోట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ.18 కోట్లు, నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి రూ.10 కోట్లు, బషీరాబాద్‌లో 30 పడకల దవాఖాన నిర్మాణానికి రూ. 10.60 కోట్లు, తాం డూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లో కాగ్నా నదిపై చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.40 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది.



## ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మండలంలోని మదన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు శుక్రవారం వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ రాములు ఆధ్వర్యంలో వికారాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆనంద్‌ను భారీ మెజార్జీతో గెలిపించాలన్నారు. -వికారాబాద్, నవంబర్ 17

# బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం

**బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



ఆమనగల్లు : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

ఆమనగల్లు, నవంబర్ 17: బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని.. సబ్బండవర్ణాల ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అర్జున్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటయ్య, రమేశ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ సభను సక్సెస్ చేయండి

ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాదసభకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. ఈ సభకు అన్ని ఏర్పాటు పూర్తైనట్లు.. ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభను సక్సెస్ చేయాలన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

కడ్తాల్, నవంబర్ 17 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అంతా అంధకారమేనని.. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడ్తాల్ గ్రామానికి చెందిన జంగయ్య, వెంకటేశ్, నరేశ్, యాదయ్యతో పాటు మరో 15 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలిపారు. దాదాపుగా 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పేదలకు చేసిందేమీలేదన్నారు. ఆ పార్టీ నాయకులకు మరోసారి అవకాశమిస్తే మళ్లీ పాత రోజులే వస్తాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, నాయకులు రమేశ్, సాయిలు, రామచంద్రయ్య, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి రెండోవిడుత శిక్షణ ఇవ్వాలి



జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ

వికారాబాద్, నవంబర్ 17: ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన పీవోలు, ఏపీవోలకు మూడు రోజులపాటు మాస్టర్ ట్రైనర్లతో రెండో విడుత శిక్షణా తరగతులు నిర్వహించాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ఆయన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్‌లో ట్రైనింగ్ నోడల్ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీల్లో స్థానిక జడ్పీహెచ్ఎస్ (బాలుర)లో పీవోలు, ఏపీవోలకు రెండో విడు త శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రైనింగ్ నోడల్ అధికారి/ ఎంపీడీవో సత్తయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి/మర్పల్లి తహసీల్దార్ గణేశ్, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ట్రైనర్లు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

షాబాద్, నవంబర్ 17: చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బరిలో నిలిచిన అభ్యర్థులతో అధికారులు సమావేశం నిర్వహించారు. శుక్రవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శిల్పాగుప్తా, వ్యయ పరిశీలకులు జనార్దన్, అజీత్‌సింగ్‌యాదవ్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. అనంతరం చేవెళ్ల ఫరా కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించారు.

## వైద్యాధికారులకు ల్యాబ్ పరీక్షలపై శిక్షణ

షాద్‌నగర్ టౌన్, నవంబర్ 17 : షాద్‌నగర్ డివిజన్‌లోని ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారులకు శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి శుక్రవారం ల్యాబ్ పరీక్షలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులను మూడు గ్రూపులుగా విభజించి వారికి 14 రకాల ల్యాబ్ పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. ఇమోగ్లోబిన్, ఆర్‌బీఎస్, యూరిన్ ఫర్ ఆల్బుమ్, హెచ్‌ఐవీ, మలేరియా, డెంగీ, క్లోరిన్ ఎస్టిమేషన్, అయోడిన్ టెస్ట్, వీఐఏ, ఫైలేరియా తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. డివిజన్‌లోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఇలాంటి వైద్య పరీక్షలను నిర్వ హించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకట్, రాజు, యాదగిరి, శివకుమార్, ఉదయ్‌రాజు, నాగశ్రీ పాల్గొన్నారు.